బీమా పాలసీలపై అవగాహన

బన్సీలాల్ పేట్, ఫిబ్రవరి 8 : పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ పేమెంట్ బ్యాంక్‌లో కొత్త ఖాతాలు తెరవడానికి, బీమా పాలసీల గురించి అవగాహన కల్పించేందుకు చాచా నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. శనివారం, సచివాలయం పోస్టాఫీసు సిబ్బంది ఆన్‌లైన్‌లో బ్యాంక్ ఖాతాలు తెరిచారు. ఖాతాదారులకు అందిస్తున్న తక్కువ ధరలో ఐదు వందలకే పది లక్షల ప్రమాద బీమా పాలసీ గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు భరోసా ఇచ్చే సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి వివరించారు. పోస్టల్ శాఖ పోస్ట్ మాస్టర్ అనూష, సిబ్బంది సంతోశ్, రాజు, శ్రీనివాస్, స్థానిక నాయకులు చిరంజీవి, మహేశ్, కలీం, దుర్గేశ్, విశాల్, సాయి సందీప్, అగస్టీన్, షబానా, శివ, అనితా పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

చిక్కడపల్లి,జనవరి 8 : పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కనాయకుడు, కార్యకర్త కృషి చేయాలని చేయాలని గాంధీనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాకేశ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ..ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ప్రచారంచేయాలి అన్నారు.ఈ సందర్భంగా పార్టీ అందించిన క్యాలెండర్, డైరీలను నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయకులు శ్రీకాంత్, సత్యనారాయణ,శ్రీనివాస్ గుప్త, గడ్డ మీది శ్రీనివాస్, పాశం రవి, కిరణ్, పి.సుధాకర్, శ్రీధర్ రెడ్డి, రవిశంకర్ గుప్తా, కుమార్ స్వామి, జి వెంకటేష్,ఎం దేవయ్య,ఎం డి గౌస్,ఎస్ టి ప్రేమ్,పి రాజకుమార్,ఈ విట్టల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జనవరి 8 : ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం రాంనగర్ డివిజన్, బాగ్ లింగంపల్లి సూర్యనగర్‌లో రూ.9 లక్షలతో, సోప్ ఫ్యాక్టరీ లైన్‌లో రూ.6 లక్షలలో నూతన డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో డ్రైనేజ్, మంచినీటి సమస్యలు పరిష్కరిస్తున్నామని, అవసరం ఉన్న చోట్ల నూతన పైప్‌లైన్లు వేయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కోట్లాది రూపాయల తో నూతన సీసీ రోడ్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులను నిర్ణీత కాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రవి చారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, నాయకులు వెంకటకృష్ణ, బబ్లూ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, టెంపుల్ జనార్ధన్, కల్యాణ్ నాయక్, ఎంవి.జనార్ధన్, ముదిగొండ మురళి, శ్రీనివాస్, రమేశ్ రెడ్డి, కూరగాయల శ్రీను, గుండు వెంకటేశ్, టీవీ రాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సూర్యనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

దేవాలయాల అభివృద్ధికి సహకారం : ఎమ్మెల్యే

చిక్కడపల్లి, జనవరి 8 : ముషీరాబాద్ నియోజకర్గ పరిధిలో దేవాలయాల పునర్నిర్మాణానికి తమ వంతు సహాకారం అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్, దోబీ ఘాట్ బస్తీలోని శ్రీ ఈదమ్మ ఆలయ పునర్నిర్మాణం పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తిభావనను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, కుమార స్వామి, నవీన్ యాదవ్, బస్తీ వాసులు మల్లికార్జున్, వెంకటేశ్ , కాంత్రి , తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కవాడిగూడ, ఫిబ్రవరి 8 : ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నాయకులు అంకితభావంతో కృషి చేయాలని కవాడిగూ డ డివిజన్ ఇన్‌చార్జి దీన్‌దయాల్‌రెడ్డి సూచించారు. కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం శనివా రం కవాడిగూడలో జరిగింది. డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డివిజన్ ఇన్‌చార్జి దీన్‌దయాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్‌తో కలిసి పార్టీ డైరీలతో పాటు క్యాలెండర్లను బూత్ అ ధ్యక్షులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బూత్ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సత్వరమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటారని చెప్పారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ బీఆర్ఎస్ పార్టీని ప్రజలకు మరింత చేరువచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సాయికృష్ణ, చిత్రాలనగర్ శ్రీహరి, రాజశేకర్‌గౌడ్, రాజుయాదవ్, రవియాదవ్, దుర్గా స్వామి, ముఖేష్, శివ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ

బన్సీలాల్ పేట్, ఫిబ్రవరి 8 : జనహిత సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని మేనేజింగ్ ట్రస్టీ నర్సింహ మూర్తి అన్నారు. బన్సీలాల్ పేట్ డివిజన్‌లోని భోలక్ పూర్‌లోని శిక్షణా కేంద్రంలో గృహోపకరణాలైన ఏసీ, ఎయిర్ కూలర్, ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, గీజర్ ల రిపేరింగ్ గురించి 10 రోజుల ఉచిత శిక్షణకు 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు హాజరు కావాలని ఆయన కోరారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్ లను అందజేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు ఎం. శ్రీనివాస్ సెల్ నంబర్ 8106887523 లో సంప్రదించాలని ఆయన అన్నారు.

మధుమేహంపై అప్రమత్తంగా ఉండాలి

కవాడిగూడ, ఫిబ్రవరి 8: మధుమేహం పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హయగ్రీవ్‌రావు సూచించారు. మధుమేహం వల్ల కలిగే అనర్థాలపై హైదరాబాద్‌లోని హోటల్ మారియట్‌లో శుక్రవారం రాత్రి సదస్సు జరిగింది. ఇందులో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హయగ్రీవ్‌రావ్, ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ ప్రసున్ దేబ్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి రవిశంకర్, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సుధాకర్‌లు పాల్గొన్నారు. మైక్రో లాబ్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో మధుమేహంపై రూపొందించిన ఇంట్రిగూయింగ్ కార్డియో డయాబెటిస్ కేసెస్ పుస్తకాన్ని ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో మధుమేహంలో చైనా మొదటి స్థానంలో ఉంటే భారత్ రెండవ స్థానంలో ఉందన్నారు. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలని లేనట్లయితే మానవ శరీరంలోని అవయవాలన్నీ చెడిపోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గుండె, మూత్రపిండాలు, కళ్లు, తదితర అవయవాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని చెప్పారు. మధుమేహం నుంచి మనను మనం ఎలా కాపాడుకోవాలన్న దానిపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఇంట్రిగూయింగ్ కార్డియో డయాబెటిస్ కేసెస్ అన్న పుస్తకంలో పొందుపరిచినటువంటి సమాచారం డాక్టర్లతో పాటు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ మురళీకృష్ణ రాజు, తదితర డాక్టర్లు పాల్గొన్నారు.

రంగరాజ్‌గౌడ్‌కు నివాళి..

కవాడిగూడ తాళ్లబస్తీకి చెందిన రంగరాజ్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు, గౌడ సంఘాల నాయకులు ఆయన నివాసానికి చేరుకొని రంగరాజ్‌గౌడ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, తదితరులు ఉన్నారు.

– కవాడిగూడ, ఫిబ్రవరి 8



ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని, తదితరులు

మహంకాళి అమ్మవారి ఆలయంలో కోటి కుంకుమార్చన

బేగంపేట్, ఫిబ్రవరి 8 : భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో నేటి నుంచి 5 రోజుల పాటు నిర్వహించే కోటి కుంకుమార్చనను ఆయన.. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా మహంకాళి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. పూజల్లో మాజీ కార్పొరేటర్లు అత్తిలి మల్లికార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ సభ్యులు కిశోర్ కుమార్, రాంమోహన్ యాదవ్, మహేందర్, అరుణ్ భట్, ఆనంద్ పాటిల్, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే అధిక నిధులు తీసుకురండి

సికింద్రాబాద్ నియోజకవర్గంలో 10 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని స్థానిక బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిజంగా సికింద్రాబాద్ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి అధిక నిధులు తీసుకొచ్చి మీ సత్తా ఏంటో నిరూపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడవద్దని, ఇక నోరు అదుపులో ఉంచుకోవాలి, లేని పక్షాన తీవ్ర మైన పరిణామాలు ఎదుర్కొంటారని వారు హెచ్చరించారు. *– సికింద్రాబాద్, ఫిబ్రవరి 8*

తాగునీటి సమస్య లేకుండా పకడ్బందీగా చర్యలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 8 : రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డివిజన్ లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నామని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. శనివారం ఆమె చిలకలగూడ పార్థిబస్తీలో జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ... ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత నెలలో బస్తీలో కొత్తగా మంచినీటి పైపులైన్ వేయడం జరిగిందని, అందులో భాగంగా బస్తీలోని 35 కుటుంబాలకు రూపాయి నల్లా కనెక్షన్‌ను అందించామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

సీతాఫల్‌మండి డివిజన్‌లో పర్యటించి, వివరాలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 8: డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. శనివారం మేడిబావి ప్రాంతంలో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ప్రతిరోజూ రెగ్యులర్‌గా డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా.. ఆమె ఆ ప్రాంతంలో అధికారులతో పర్యటించి డ్రైనేజీలైన్‌ను పరిశీలించి సమస్యను గుర్తించారు. ఈ సందర్భంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన డ్రైనేజీలైన్‌కు ప్రపోజల్స్ తయారు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా డ్రైనేజీ లైన్ పనులకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని అధికారులను కోరారు. ఓవర్ ఫ్లో కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ఆమె స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ .. ఏమైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పింఛన్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఆశ చూపారని, మాకు ఎలాంటి స్కీమ్ వర్తించలేదని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రజల తరపున మేము ప్రశ్నిస్తూనే ఉన్నామని, మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కార్పొరేటర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ పాల్గొన్నారు.

రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..

సికింద్రాబాద్, ఫిబ్రవరి 8: రేషన్ కార్డుల మంజూరు విషయంలో ప్రజలను ప్రభుత్వం మభ్యపెడుతుందని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. శనివారం ఉదయం రేషన్ కార్డుల అప్లికేషన్ క్లారిటీ కోసం సీతాఫల్‌మండిలోని మీ-సేవ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శుక్రవారం రాత్రి కొత్త రేషన్ కార్డుల కోసం మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించి శనివారం ఉదయం రేషన్ కార్డులకు సంబంధించిన వెబ్ సైట్‌ను నిలిపివేసిందని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిన్న రాత్రి విడుదల చేసిన సర్క్యులర్ చూసి మేము ప్రజలకు సమాచారం ఇవ్వగా వారు ఈ రోజు మీ-సేవ కేంద్రాల వద్దకు వెళ్ళగా వెబ్‌సైట్ నిలిలివేశారని తెలుపగా వాపోయినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌కు ఏమి విలువ ఉన్నట్లు అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం ఒక సర్క్యులర్ పంపినప్పుడు దానికి కట్టుబడి ఉండాలి అని అన్నారు . మళ్లీ ఇప్పుడు ప్రజా పాలనలో పెట్టిన అప్లికేషన్‌ను పరిగణలోకి తీసుకుంటామని అనడం విడ్డూరంగా ఉందన్నారు . ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టడం ప్ర భుత్వానికి కొత్తేమికాదని అని ఆమె ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుల విషయంలో తొందరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీపై అవగాహన

బొల్లారం, ఫిబ్రవరి 8: ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి కృషి చేయాలని మారేడ్‌పల్లి జోన్ డిప్యూటీ విద్యాధికారి బాలు నాయక్, బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు నాగార్జున అన్నారు. శనివారం తిరుమలగిరి హోలీ ఫ్యామిలీ పాఠశాలలో తిరుమలగిరి మండలం ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు జాతీయ నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1-18 ఏండ్ల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి,ఫిబ్రవరి8 : మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ర్రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో మత్స్య మహిళల జాతీయ సదస్సు ,అఖిల భారత మత్స్యకారుల మత్స్య కార్మిక సమాఖ్య (ఏఐఎఫ్ఏఫ్ఫడబ్లూఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాలు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ.. మహిళా మత్స్య కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. మత్స్య కార్మికులు తమ పిల్లలను చదివించుకోవాలని సూచించారని. సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ హేమలత మాట్లాడుతూ..భారత దేశంలో 12.3 మిలియన్లపైగా మహిళలు చేపలు పట్టడం, సాగు, విక్రయాలు చేయడం లాంటి పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. చేప పరిశ్రమలో మహిళలు అనేక సవాళ్ళు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని అన్నారు. జాతీయ కార్యదర్శి బాల కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహా మాట్లాడుతూ.. దేశంలోని మత్స్య మహిళల సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేబు శేషు బర్మన్,పి. స్టాన్లీ, కేరళ ర్రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ టి.మనోహరన్, మత్స్య మహిళా ఆర్గనైజింగ్ కమిటీ ర్రాష్ట్ర కో కన్వీనర్ బక్కి బాలమణి, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో కన్వీనర్ చంద్రి పుష్ప, కుంట పుష్ప లత, జిల్లా కో కన్వీనర్ నవనీత, బుడాల లక్ష్మి, నీలగిరి రజనీ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బేగంపేట్ ఫిబ్రవరి 8 : బేగంపేట డివిజన్‌లో కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు . శనివారం బేగంపేట డివిజన్‌లో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. బేగంపేట్ డివిజన్ ఎరుకల బస్తీలో కమ్యూనిటీ హాల్ పనులు పరిశీలించి.. పనులు పూర్తి అయినందున కమ్యూనిటీ హాల్‌ను స్థానికులకు అప్పగించారు. అనంతరం ప్రకాశ్‌నగర్ రోడ్డును పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖార్డు సంస్థ వ్యస్థాపకులు సుమన్ మల్లాది, మంజులత ఆధ్వర్యంలో బ్రాహ్మణవాడి రామానంద మెమోరియల్ సెంటర్‌లో 40 మంది మహిళలకు శిక్షణా కేంద్రంలో కుట్టు మెషిన్లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ సురభివాణీదేవి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, నరేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్టు మెషిన్ల పంపిణీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి..

చిక్కడపల్లి, జనవరి 8: బాగ్‌లింగంపల్లిలోని డా బీఆర్ అంబేడ్కర్ ఉన్నత కళాశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై మాట్లాడు తూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాను ఎంచుకుని.. దాన్ని సాధించే దిశగా క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. ఈ కళాశాల లో చదువుకున్న విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. లక్ష్యసాధనకై నిరంతర శ్రమ, పట్టుదల కలిగి ప్రయత్నం చేయడం ద్వారా గొప్ప విజయాలను సాధించవచ్చని తెలిపారు. అంబేద్కర్ కళాశాల సెక్రటరీ గడ్డం వినోద్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం సేవ్ ఎన్విరాన్‌మెంట్ అనే అంశంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన ఫుడ్ కోర్టులలోని ఆహార పదార్థాలను ,చేతివృత్తుల ద్వారా తయారు చేయబడిన అనేక రకాల వస్తువులను ప్రదర్శించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ విష్ణు ప్రియ, ప్రిన్సిపాల్స్ విఠలాచారి, మేరీ , వైస్ ప్రిన్సిపాల్ రాధా రాణి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏవో కిరణ్ కుమార్ జూనియర్, డ్రిగీ ,లా మరియు ఎంబీఏ కళాశాలల ప్రిన్సిపాల్స్ , అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలరించిన కర్ణాటక సంగీత కచేరి

ముషీరాబాద్, ఫిబ్రవరి 8 : చిక్కడపల్లి త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణాచారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన కర్ణాటక సంగీత కచేరి శ్రోతలను అలరించింది. నృత్య గురువు సంయుక్త కర్ణాటక సంగీతాన్ని శ్రావ్యంగా అలపించి అలరించారు. ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని నృత్యకారులను సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో త్రినాథరావు, కె.వెంకటరావు, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి : మాజీ ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారి జన్మదినం సందర్భంగా తెలుగు సాంస్కృతిక , సారస్వత సంఘం(ఇట్కులా) అధ్యక్షుడు కళా రత్నం డాక్టర్ కె. ధర్మారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లేశ్ మృతి

సికింద్రాబాద్,ఫిబ్రవరి 8: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మంద మల్లేశ్ మృతి చెందారు. శనివారం బౌద్ధనగర్‌లో మంద మల్లేశ్ భౌతికదేహాన్ని ఆ పార్టీ యువ నేత తీగళ్ళ రామేశ్వర గౌడ్ సందర్శించి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. మల్లేశ్ స్థానికంగా చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కంది శైలజ, నేతలు కంది నారాయణ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 8 : శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆమె.. తుకారంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డగుట్ట చౌరస్తా, సీ, డీ సెక్షన్ ఆర్ఆర్‌సీ మైదానం, పహాడీ హనుమాన్ దేవాలయం పరిసర ప్రాంతాలు, మరాఠా బస్తీ, తుకారాం గేట్ సుభాశ్ చంద్రబోస్ విగ్రహం, తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి పెట్రోలింగ్ జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ... రాత్రి సమయంలో పెట్రోలింగ్ పెంచి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘాను పెంచడంతో పాటు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆమె పోలీసులకు తెలిపారు. ఈ తనిఖీలో తుకారం గేట్ సీఐ శంకర్, పోలీసులు పాల్గొన్నారు.

తుకారంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలిస్తున్న డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి

సర్వత్ హుస్సేన్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 8: ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో శనివారం ఆర్ట్స్ కాలేజీలోని హాల్ నంబర్ 133లో పూర్వ విద్యార్థి దివంగత సర్వత్ హుస్సేన్ స్మారక సభ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకు మాజీ విదేశాంగ వ్యవహారాల, సమాచార ప్రసారాల మాజీ మేనేజర్ ఎరిక్ చిజ్జే పాల్గొని కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా